# నటనమాడవే మయూరీ

## శ్రీమతి లంక లలిత గారి సౌజన్యంతో

ఇది రావు బాలసరస్వతి గారి పాట అని ఆవిడ తెలియచేస్తున్నారు

నటనమాడవే మయూరీ నటనమాడవే మయూరీ

నటనమాడవే నటనమాడవే

కటి యిటునటు కదలియాడ చిరుపదాలు చిందులాడ

వంపుల మెడ సొంపులొలుక యింపుగ గళమెత్తి పాడి || నటన ||

చల్లని సడి గాలి పిల్ల మెల్లగ నిను తాకెనుగా

రెక్కల సందున యేదో చక్కిలిగింతాయెనుగా || నటన ||

ఆకసంపుటంచు దాటి పైకి పైకి తాకి వచ్చు

నీలి మబ్బు దుప్పటాన తేలియాడు కలలలోన || నటన ||

ఉరుముల సడి మెరపులబడి చినుకుల జడి తాళముగా

సరస నీ సఖులు పురి విడి వన్నెల కన్నుల చూడగ || నటన ||



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com